సూర్య
కర్నూలు | నంద్యాల
సోమవారం | 02 అక్టోబర్ 2023 | పేజీలు 8

# చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

- గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ
- కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఎంతగానో ఉందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. ఆదివారం "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమంలో భాగంగా కోడుమూరు గ్రామ పంచాయతీ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసి, కూడలిలో ఏర్పాటు మిగతా 2లో




వరదల సమయంలో నీట మునిగిన లింగాల గట్టు మత్స్యకార గ్రామం

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** కర్నూలు వరద కష్టాలకు నేటికి 14 ఏళ్లు, అక్టోబరు 2,2009లో అనూహ్యంగా వచ్చిన వరదనీరు జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. కృష్ణా, తుంగభద్ర, హంద్రీ, కుందూ నదులన్నీ కలిసి ఉప్పొంగి కర్నూలును ముంచెత్తాయి. నగరంలోనే లక్ష కుటుంబాలు సర్వం కోల్పోయాయి.రెండు రోజులు ప్రజలు ఇళ్ల పైభాగంలోనే ఉండాలసి వచ్చింది. శ్రీశైలం డ్యాం నిర్మాణానికి 1963లో శంకుస్థాపన చేసి 1984లో జాతికి అంకితం చేశారు. డ్యాంకు రెండు సార్లు బారీ వరద తాకింది. 1999లో ఒకసారి 2009లో మరొకసారి అతి భారీ వరద వచ్చింది. 2009 సంవత్సరంలో శ్రీశైలం డ్యాంకు వచ్చిన భారీ వరద కారణంగా కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం, లింగాలగట్టు మత్స్యకార గ్రామం నీట మునిగాయి. వరదల సంభవించి నేటికి 14 ఏళ్లు గడుస్తున్న మత్స్యకారులు పక్క గృహానికి నోచుకోలేదు. శ్రీశైలం డ్యాంకు 2009 అక్టోబర్ 2 వరదలపై సూర్య ప్రత్యేక కథనం..... మిగతా 2లో


స్లూయిజ్ గేట్ ద్వారా వృధాగా పోతున్న నీరు

# శ్రీశైలం డ్యాం వరద గాయానికి 14 ఏళ్లు

- తీరని ముంపు బాధితుల కష్టాలు
- అభివృద్ధికి నోచుకోని వరద గ్రామాలు..?
- అభివృద్ధికి ఆమడ దూరంలో లింగాలగట్టు మత్స్యకార గ్రామం
- ఏళ్లు గడుస్తున్న పక్కా గృహం ఊసే లేదు
- మానవతా దృక్పథంతో అటవీ శాఖ నిబంధనలు సడలిస్తే గ్రామం అభివృద్ధి చెందే అవకాశం


గత ఏడాది పది గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల దృశ్యం (ఫైల్ ఫోటో)


సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి కోట్ల

# ఖాకీలపై కేసులు పెడతాం..!

- అధికార పార్టీకి పోలీసులు కొమ్ము కాస్తున్నారు
- భాస్కర్‌రెడ్డిపై చేయి చేసుకున్న పోలీస్‌పై న్యాయ పోరాటం
- టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి

**ఆదోని, మేజర్‌న్యూస్ :** అధికార పక్షానికి ఖాకీలు కొమ్ము కాస్తున్నారని...తమ పార్టీ శ్రేణులకు అమానుషంగా దాడి చేసిన ఖాకీలపై కేసులు పెట్టి న్యాయ పోరాటం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఆదోని మండలం మదిరె గ్రామంలోని మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్పలను వారి స్వగ్రామంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# పేదలపై ఉక్కుపాదం

- బొగ్గులైన్‌లో దుకాణాల కూల్చివేత
- నంద్యాలలో ఉద్రిక్తత
- అభివృద్ధిలో భాగమంటున్న అధికార యంత్రాంగం
- కూల్చివేతను అడ్డుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూమా-స్టేషన్‌కు తరలింపు
- పేదలకు పట్టాలిచ్చి... మౌలిక వసతులు కల్పించాలి : భూమా
- స్టేషన్ ఎదుట బాధితుల ధర్నా
- ఇళ్లు తొలగించుకునేందుకు గడువిచ్చిన అధికారులు


అధికారులతో మాట్లాడుతున్న భూమా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాలలో అప్పుడప్పుడే తెల్లారుతుంది. ప్రశాంతమైన వాతావరణంలో వాహనాలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నాయి. ముందుగా పోలీసులు ఆ తర్వాత రెవెన్యూ మిగతా 7లో

# ఒకరోజు - ఒకగంట

- నగర మేయర్ బి.వై రామయ్య

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** స్వచ్ఛత హీ సే- స్వచ్ఛత కోసం ఒక రోజు ఒక గంట సమయం కేటాయించాలని నగర మేయర్ బి.వై.రామయ్య మిగతా 2లో


చెత్తను శుభ్రం చేస్తున్న దృశ్యం

సూర్య

సోమవారం | 02 అక్టోబర్ 2023

# శ్రీశైలం డ్యాం వరద గాయానికి 14 ఏళ్లు

(మొదటిపేజీ తరువాయి)

**భారీ వరదలకు చెక్కు చెదరని నిర్మాణం శ్రీశైలం డ్యాం**

1999,2009లో సంభవించిన భారీ వరదలకు తట్టుకుని చెక్కుచెదరని నిర్మాణం శ్రీశైలం డ్యాం. సముద్రమట్టానికి 905 అడుగుల ఎత్తు,512 మీటర్ల పొడవుతో నిర్మించిన ఈ జలాశయం గరిష్టస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 308 టీఎంసీలుగా రూపకల్పన చేశారు.12 రేడియట్ క్రస్ట్ గేట్లు ఒకొక్కటి 60 అడుగుల వెడల్పు, 55 అడుగుల పొడవుతో నిర్మించారు.మరో రెండు స్లూయిస్ గేట్లను డ్యాం దిగువున నిర్మించారు. అతి తక్కువ ఖర్చుతో జల విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా కృష్ణాడెల్టా,ఎస్ఆర్ బీసీ,ఎస్ఎల్ బీసీ పరిధిలోని పంట పొలాలలకు నీరు అందించేందుకు నిర్మాణాన్ని చేపట్టారు.ఈ డ్యాం నీటిపై ఆధార పడి వెలుగొండ పూలసుబ్బయ్య ప్రాజెక్టు,ఎలిమినేట్ మాధవరెడ్డి ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు.దిగువున 6,500 అడుగుల వద్ద 904 అడుగుల ఎత్తులో 1780 అడుగుల పొడవుతో ఒక ఆర్ సీసీ బ్రిడ్జిని నిర్మాణం చేశారు.ఈబ్రిడ్జి శ్రీశైలం- హైదరాబాద్ రహదారిగా ఉపయోగపడుతోంది.



శ్రీశైలం డ్యాం



నేడు వెలవెలబోతున్న శ్రీశైలం డ్యాం

**శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం**

శ్రీశైలం డ్యాంకు కుడివైపున ముందు భాగంలో శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించారు.1963లో జులై నెలలో అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఈ విద్యుత్ కేంద్రానికి శంకుస్థావన చేశారు.సివిల్, ఎలక్ట్రికల్ పనుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించి సుమారుగా రూ.120 కోట్లతో ప్రాజెక్టును పూర్తి చేశారు.1982లో అక్టోబర్ 29న కుడిగట్టు విద్యుత్ కేంద్రాన్ని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ జాతికి అంకితం చేశారు.కుడిగట్టులో మొత్తం 7 యూనిట్లు ఒక్కోటి 110 మెగావాట్ల సామర్థ్యంతో పనిచేస్తాయి.మొదటి యూనిట్ ఆగస్టు 30,1982లో ప్రారంబించారు.రెండో యూనిట్ ను 1982 డిసెంబర్ 4న ప్రారంభించారు.మూడవ యూనిట్ ని 1983 లో,4వ యూనిట్ ని 1984లో,5,6 వ యూనిట్లను 1986 లో,7 వ యూనిట్ ని 1987 సంవత్సరంలో ప్రారంభించారు. 1982 సంవత్సరములో ఒక్క యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి,1987లో 7 యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టారు.రెండు తెలుగు రాష్ట్రాలకు 3/4 వంతు విద్యుత్తును శ్రీశైలం కుడి,ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల ద్వారానే సరఫరా జరుగుతుంది. ఈ కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం 1999,2009 వరదల్లో నీట మునికి భారీ నష్టం సంభవించింది.తక్షణమే అప్పటి ప్రభుత్వాలు వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి విద్యుత్ కేంద్రాన్ని పునరుద్ధరించి రాష్ట్రానికి వెలుగులు అందిస్తున్నారు.

**అభివృద్ధికి ఆమడ దూరంలో లింగాలగట్టు గ్రామం**

శ్రీశైలం డ్యాం దిగువన గల లింగాల గట్టు మత్స్యకార గ్రామం అభివృద్ధి ఆమడు దూరంలో ఉంటూ అక్కడి మత్స్యకారులు సరైన మౌలిక వసతులు లేక అరాకొర వసతులతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతంలో వున్న ఈ లింగాలగట్టులో వైజాగ్ క్యాంప్,బోయ క్యాంపు అను రెండు కాలనీలు వున్నాయి.శ్రీశైలం జలాశయానికి 2009లో వచ్చిన భారీ వరదలకు పూర్తిగా నీట మునిగాయి. మత్స్యకారులందరూ సర్వ కోల్పోయి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస క్రేంద్రాల్లో అప్పట్లో జీవనం సాగించారు.సుండిపెంటలో శాశ్వత ప్రాతి పదికన స్థలాలు కేటాయించి గృహ నిర్మాణాలు చేపడతామని అప్పటి ప్రభుత్వాలు హామీ ఇచ్చిన అవి నేటికి అమలుకు నోచుకోలేదు.ఏళ్లు గడుస్తున్న మత్స్యకారులు పక్కా గృహానికి నోచుకోవటం లేదు. చేపల వేటే జీవనాధారంగా గంగమ్మ తల్లిని నమ్ముకుని జీవించే మత్స్యకారులు మాత్రం కుటుంబాలను పోషించుకునేందుకు మరలా గ్రామంలోనే నీట మునిగిన గృహాలకు అప్పట్లో మరమ్మత్తులు చేసుకొని రేకులతో గృహాలు నిర్మించుకొని అప్పటినుండి జీవనం కొనసాగిస్తున్నారు.కొర్ ఏరియా కావటంతో అటవీ శాఖ నిబంధనలను పకడ్బందీగా ఉండటంతో గ్రామంలో అభివృద్ధికి నిబంధనలు అడ్డంకిగా మారాయి.గతంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యేలుగా ఉన్నటువంటి ఏరాసు ప్రతాపరెడ్డి నీటి వసతిని కల్పించగా,బుడ్డా రాజశేఖర్ రెడ్డి విద్యుత్ సమస్యను తీర్చారు.అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చొరవతో మత్స్యకారులకు లైసెన్సులు ఇప్పించడంతోపాటు కొత్త వారికి సొసైటీ సభ్యత్వం కల్పించారు. లింగాలగట్టు గ్రామంలోనే ప్రస్తుతం ఉన్న గృహాలలో జీవనోపాధి నిమిత్తం తాత్కాలికంగా నివాసం ఉంటూ,సున్నిపెంట గ్రామంలో శాశ్వత ప్రాతిపదన పక్కా గృహాలు నిర్మిస్తే బాగుంటదని మత్స్యకారులు అభిప్రాయపడుతున్నారు.400కు పైగా కుటుంబాలు 1000 మందికి పైగా జనాభా కలిగిన మత్స్యకార గ్రామంలో జలాశయానికి భారీగా వరద వచ్చే ప్రతిసారి గ్రామం పరిస్థితి ఎలా ఉంటుందని అక్కడి వారు బిక్కుబిక్కుమంటూ నేటికీ జీవనం సాగిస్తున్నారు. వర్షాలకు సైతం గృహాల పైకప్పుల నుంచి నీరు లీకేజీ కావడం మరోవైపు కోతుల బెడదతో చాలా దయనీయ, భయాందోళన పరిస్థితిని అనుభవిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు.ఇప్పటికైనా మానవతా దృక్పథంతో అటవీ శాఖ నిబంధనలను సడలించి ప్రభుత్వం గ్రామాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**కనీసం మరుగుదొడ్లయిన నిర్మించండి**

లింగాలగట్టు మత్స్యకార గ్రామంలో మరుగుదొడ్లు లేక అందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మహిళల పరిస్థితి వర్ణనాతీతంగా ఉందని కనీసం మరుగుదొడ్లయిన నిర్మించాలని మత్స్యకారులు వాపోతున్నారు.పిల్లలు పెరిగి పెళ్లిళ్లు చేసుకొని కుటుంబాలు పెరగడంతో అందరం వున్న చిన్న గృహాల్లో ఉండలేకపోతున్నామని, కనీసం పాత గృహాలకు అయినా మరమ్మత్తులు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**నాడు జలకళ..నేడు వెలవెల...**

గతంలో ఎన్నడు లేనివిధంగా ఈ ఏడాది శ్రీశైలం డ్యాం కనీస పూర్తిస్థాయి నీటిమట్టానికి కూడా చేరుకోకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు లక్షల ఎకరాల్లో పంటలకు నీరు లేక రైతులకు భారీ నష్టం వాటిల్లింది.మరోవైపు కృష్ణమ్మను నమ్ముకొని చేపల వేట ద్వారా జీవనం సాగిస్తున్న లింగాలగట్టు మత్స్యకార గ్రామ ప్రజలు కూడా జలాశయం నిండకపోవడంతో ఆందోళన చెందుతున్నారు దాదాపుగా ఈ ఏడాది శ్రీశైలం డ్యాం నిండే పరిస్థితి కనిపించడం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.గత ఏడాది ఇదే సమయానికి శ్రీశైలం డ్యాం గేట్ల ద్వారా కృష్ణమ్మ నాగార్జునసాగర్ వైపు పరుగులెడింది.వస్తున్న వరద కారణంగా పలుమార్లు 10 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు.కానీ ఈ ఏడాది అటువంటి పరిస్థితి లేక శ్రీశైలం డ్యాం నేడు వెలవెల పోతుంది.

**నిపుణుల నివేదికకు నీళ్లు..?**

శ్రీశైలం జలాశయం నిర్వహణ కోసం రూ.100 కోట్లకు పైగా నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రభుత్వాలు నిధులు కేటాయించ కపోవడంతో పనులు పడకేశాయి. గేట్ల వద్ద నీరు లీకై వృథాగా పోతోంది.గేట్ల వద్ద రబ్బరు సీల్ అమరిక సరిగా లేకపోవడంతో స్లూయిజ్ లీకుల ద్వారా నీరు వృథాగా పోతుంది.ఫ్లంజ్ పూల్ నిర్వహణలో విషయంలో నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చినా ఇంతవరకు ముందడుగు పడటం లేదని పలువురు విమర్శిస్తున్నారు.50 ఏళ్లు దాటిన ఏ ప్రాజెక్టుకైనా మరమ్మతు పనులు చేపట్టాలని నిబంధనలు ఉన్నాయని,గత జులైలో శ్రీశైలం డ్యాంను సందర్శించిన మాజీ రాజ్యసభ సభ్యుల గంగుల ప్రతాపరెడ్డి అన్నారు.శ్రీశైల డ్యాంకు రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.

# ఒక రోజు- ఒక గంట

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఆదివారం నగరంలోని సంకల్‌భాఘ్, తుంగభద్ర నది ఒడ్డున నగర ప్రజలు, ఎన్‌సీసీ విద్యార్థులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్పొరేషన్ అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. తమ వంతు బాధ్యతగా నగర ప్రజలు కూడా చెత్తను ఎక్కడి పడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టల్లో వేసి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భార్గవతేజ, అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్, కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాకీలపై కేసులు పెడతాం ... !

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాంతియుతంగా పోరాటం, నిరసన చేయడం ప్రజల హక్కు అన్నారు. ఇందులోభాగంగానే చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ, తమ పార్టీ శ్రేణులు శాంతియుతంగా నిరసన చేస్తున్న క్రమంలో అధికార పార్టీ నాయకులకు పోలీసులు లొంగి భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్పలపై చెంప మీద చేయి చేసుకోవడం, బూట్ కాలుతో తన్నడం పోలీసులకు తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని చేతులో తీసుకొని పోలీసులు తమ నాయకులపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టి న్యాయస్థానాన్ని ఆశ్రయించి వారికి తగిన శిక్ష పడేంతవరకు వదిలేది లేదని కోట్ల అన్నారు. ఇప్పటికైనా పోలీసులు రక్షణగా ఉండాలేగాని పాలకుల పక్షానికి లొంగి పోలీసులు బలి కాకూడదని హితవు పలికారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో వస్తుందని, అప్పుడు వారి పరిస్థితి ఏమిటని వారు హెచ్చరించారు. పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేయాలేతప్పా రాజకీయ నాయకులకు తలొగ్గి ఇష్టారాజ్యంగా వ్యవహరించి తాము అధికారంలోకి వచ్చాక వారికి తగిన మూల్యం చెల్లింక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సౌదీ రవూఫ్, టీడీపీ మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, ఫకృద్దీన్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కల్లూరు మేజర్ న్యూస్:** కల్లూరు మండలం సల్కాపురం గ్రామంలో ఎంపీపీబోయ శారద, సర్పంచ్ బోయ మద్దిలేటి, ఈవో ఆర్ డి రవి కిషోర్ అధ్వర్యంలో స్వచ్ఛభారత్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పి యం నరేంద్రమోదీజీ, పిలుపు మేరకు స్వచ్ఛాభారత్ మనగుడి మనబడి మనగ్రామం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అని ప్రతి ఒక్కరు పాలు పంచుకావాలని అన్నారు. వార్డ్ మెంబర్ మిన్నల, గ్రామ ప్రజలుపరమేష్,నాగరాజు, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం తహసీల్దారు సుభద్రమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సీనియర్ ఓటర్లైన బాలమున్నయ్య,హుసేన్‌వళి తదితరులను సన్మానించామన్నారు.కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

(మొదటిపేజీ తరువాయి)

చేసిన జాతి పిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోవడమే మనము సమాజానికి అందిస్తున్న సేవా అని అన్నారు. ఇప్పటికే జిల్లాలోని ప్రతి గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం కింద పారిశుద్ధ్య కార్మికులు ఇంటికి వచ్చి చెత్త సేకరణ చేస్తున్నారని అందుకు ప్రజలు కూడా సహకరించి తడి చెత్త- పొడి చెత్త ను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. తడి చెత్త నుండి మనము సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నామన్నారు. ఈ స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లి ఉద్యమంలో చేపడుతున్నాం. ఇంకా నిబద్ధతతో పనిచేసి మన పరిసరాలను మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని గ్రామంలోని ప్రజల ఆరోగ్యాన్ని, మన సమాజాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. మనము పీల్చే గాలి, మనము త్రాగే నీరు యొక్క ప్రభావం మనల్ని ప్రేరేపిస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైందని వీటిని ఎలా డిస్పోస్ చేయాలనేది ఒక ప్రణాళిక బద్ధంగా చేసుకోవాలన్నారు. పరిశుభ్రత అనేది మన ఇంటిలోనే కాకుండా, పాఠశాలలలోనూ, కమ్యూనిటీ భవనం నందు, శుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో నడుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ప్రతి రోజు ఉ.4గం.ల నుంచి సాయంత్రం దాకా ఏదైతే ఇబ్బందికర పరిస్థితులు ఉన్న వాటిని శుభ్రం చేస్తూ వారి ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా గ్రామాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో వారి కృషి మాటల్లో చెప్పివి కావని, మనమంతా ఆరోగ్యంగా ఉండడం కోసం వారు నిరంతరం కృషి చేస్తారన్నారు. వర్షా భావ పరిస్థితులలో కూడా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులను మనం ఎంత గానో గౌరవించుకోవాల్సి ఉందన్నారు. మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం సుమారు 100 చెత్త సేకరణ వాహనాల ద్వారా చెత్తను సేకరించడం జరుగుతుందన్నారు. అందుకుగాను మనం కూడా మన వంతు బాధ్యతగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా “స్వచ్ఛత హీ సేవ” ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్, కోడుమూరు శాసన సభ్యులు, అధికారులు కావించారు. ఐదుగురు పారిశుద్ధ్య కార్మికులను (క్లాప్ మిత్రాలు) బి.సువర్ణమ్మ, ఎం.అరుణమ్మ, ఎస్.ప్రమీలమ్మ, బి. సరోజమ్మ, ఎం.నాగరాజులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్ దుశాలువ, పూలదండతో సత్కరించారు. అదే విధంగా గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి జిల్లా కలెక్టర్ గారిని దుశాలువతో సత్కరించారు. కూడలిలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్ వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం “స్వచ్ఛత హీ సేవ” కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కోడుమూరు గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, ఎంపీపీ రూతమ్మ, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఎంపిడిఓ చంద్రశేఖర్, తహశీల్దార్ జయన్న తదితరులు పాల్గొన్నారు.

## దక్షణ భారత కుంభర ఫెడరేషన్ యువజన అధ్యక్షునిగా కుమ్మరి సుధాకర్ ఎన్నిక



**డోన్, మేజర్ న్యూస్ :** దక్షణ భారత కుంభర (ప్రజాపతి/శాలివాహన) ఫెడరేషన్ యువజన అధ్యక్షునిగా కుమ్మరి సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం బెంగళూరులో దక్షణ భారత కుంభార (ప్రజాపతి) ఫెడరేషన్ అధ్యక్షులు శివ కుమార్ చౌడ శెట్టి , తుగ్గలి నాగేంద్ర , ఐలాపురం శ్రీను ల సమక్షంలో కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుండీ దక్షణ భారత కుంభార (ప్రజాపతి శాలివాహన) ఫెడరేషన్ యువజన అధ్యక్షునిగా గార్లదిన్నె కుమ్మరి సుధాకర్ , దక్షణ భారత కుంభార (ప్రజాపతి)ఫెడరేషన్ ఉప్పాధ్యక్షుడు గా టీచర్ శ్రీను ,దక్షణ భారత కుంభార (ప్రజాపతి)ఫెడరేషన్ కార్యనిర్వ హక కార్యదర్శి గా కుమ్మరి బలరాముడు ,దక్షణ భారత కుంభార (ప్రజాపతి)ఫెడరేషన్ కార్యదర్శులు గా కుమ్మరి బజారప్ప ,కుమ్మరి ఓబులేష్, కుమ్మరి మధు, కార్యవర్గ సభ్యులుగా కుమ్మరి గురుమూర్తి, కుమ్మరి.వెంకటేశ్వర్లులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### మాజీ సీఎం చంద్రబాబు జైలు నుండి బయటకు రావాలని

## ఆలయాలలో పూజలు


బ్రహ్మంగారిమఠంలో పూజ నిర్వహించి బయటకు వస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** విశ్వబ్రాహ్మణ బీసీ సాధికార సమితి తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు మాజీ మంత్రివర్యులు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి త్వరగా బయటికి రావాలని కోరుతూ వివిధ హిందూ దేవాలయాలలో పూజలు నిర్వహించారు. ఆళ్లగడ్డ విశ్వబ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ రామాచారి విశ్వకర్మ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు బ్రహ్మంగారి మఠము నందు ఆదివారం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మరియు జగన్మాత ఈశ్వరి మహాదేవి మఠము నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాచారి విశ్వకర్మ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి త్వరగా బయటికి వచ్చి 2024 సార్వత్రిక ఎన్నికలలో అఖండ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని పూజలు నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా బీసీ విశ్వబ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ విశ్వనాథచారి, కమలాపురం నరసింహచారి, జమ్మలమడుగు నరసింహచారి, తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో సీనియర్ సాఫ్ట్‌బాల్ బాలబాలికల జట్ల

## ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఏక్యాంపు మాంటిస్సోరి హైస్కూల్‌లో ఆదివారం సీనియర్ సాఫ్ట్‌బాల్ బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 100మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ నెల 16వతేదీ నుంచి 18వతేదీ వరకు నంద్యాల జిల్లాలో జరిగే 10వ రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు నైపుణ్యాలు ప్రదర్శించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీర్‌హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ ఉమామహేశ్వరి, కోశాధికారి అయ్యన్నగౌడ్, వ్యాయమ ఉపాధ్యాయులు కళ్యాణి, బాష, అరుణ, తేజశ్విని, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం


నివాళులర్పిస్తున్న దృశ్యం

### డీటీఎఫ్ లక్ష్మారెడ్డి సేవలు

## చిరస్మరణీయం

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయమని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్‌శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణయ్య అన్నారు. ఆదివారం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కరే క్రిష్ణ అధ్యక్షతన లక్ష్మారెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పినాకపాణి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరావు, గట్టు తిమ్మప్ప, రత్నంఏసేపు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమం తాత్కాలిక వాయిదా

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం నేడు తాత్కలికంగా వాయిదా వేసినట్లు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా స్పందన కార్యక్రమం వాయిదా వేశామన్నారు. కావునా అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి పోలీసు కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి రావద్దని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

NANDYAL MUNICIPALITY
e-procurement Tender Notice No.22/2023-24/E1, Dt :30.9.2023
e-procurement.gov.in

## నిరాహార దీక్షను విజయవంతం చేయండి




**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** బనగానపల్లె పట్టణంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపడుతున్న నిరాహార దీక్షకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం 9-00 గంటలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాజమండ్రి సెంట్రల్ జైలులో నిరాహార దీక్షకు కూర్చోవడం జరుగుతుందని,చంద్రబాబు నాయుడుకి మద్దతుగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి కూడా దీక్ష నిర్వహిస్తున్నారని, వారికి సంఘీభావం తెలియజేస్తూ బనగానపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి, వారి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి కూడా అక్రమ అరెస్ట్ కు మద్దతుగా బనగానపల్లె స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిరాహార దీక్ష ఉదయం 9 – 00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దీక్షకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు దీక్షకు మద్దతు తెలియజేస్తూ విజయవంతం చేయాలని కోరారు.



## పాముకాటుకు గురై రైతు మృతి

**ప్యాపిలి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జలదుర్గం గ్రామానికి చెందిన శిలివేరు రాముడు (40) అనే రైతు పాముకాటుకు గురై శనివారం రాత్రి మృతి చెందాడు.
బంధువులు తెలిపిన వివరాల మేరకు పొలం పనుల నిమిత్తం పొలంలో పనిచేస్తుండగా పాము కాటు వేసినట్లు,మెరుగైన వైద్య చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతిడికి భార్య పద్మావతి కుమారుడు, కూతురు వున్నారు. జలదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.
1కెఎన్ఎల్14: లభించిన గుర్తు తెలియని శవం

## గుర్తు తెలియని శవం లభ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని జోహరాపురం బ్రిడ్జి వద్ద ఆదివారం గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. సుమారు 45ఏళ్ల వయసు కలిగి తెలుపు, నలుపు గీతల షర్ట్, ఎర్రని బనియన్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలన్నారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## తండ్రిపై తనయుడు దాడి



**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జాలవాడి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన ఘర్షణలో తండ్రి కురవ రామన్న పై తనయుడు హరి తోపాటు మరోవ్యక్తి కలిసి బండరాయి తో దాడి చేసి రక్త గాయం పరిచారు. బాధితుడు కురవ రామన్న అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జాలవాడి గ్రామానికి చెందిన కరువ రామన్న గత వారం రోజులు క్రితం మసీదు పురం గ్రామంలో ఓ రైతు వద్ద రూ 75.000వేలు చొప్పున రెండు ఎద్దులు కోనుగోలు చేసి వాటిని తన పోలంలో కట్టివేయడం జరిగిందని తెలిపారు. అయితే నా కుమారుడు హరి నీవు ఎద్దులు ఎంత ఖరీదు పెట్టి కొన్నావో అంత డబ్బులు నీకుఇస్తానని చెప్పి పోలంలోఉన్న రెండు ఎద్దులను తన ఇంట్లోనే గాడికి కట్టేసినట్లు చెప్పారు. అయితే నామిరపపంటపోలాలకు పురుగు మందులు. ఎరువులు తెచ్చుకోవాలంటూ డబ్బులు ఇవ్వమని హరిని అడిగితే నన్నే డబ్బులు అడుగుతావా అంటూ ప్రక్కనే ఉన్న బండ రాయితో నాతలపైదాడి చేసి రక్త గాయపరిచారని బాధితుడు తెలిపాడు. రక్త గాయాల తోరాత్రికి రాత్రి అక్కడ నుండి ఎమ్మిగనూరు పట్టణంలో పోలీస్టేషన్ కు వెళ్ళగా అక్కడ పోలీసులు చికిత్స నిమిత్తం ప్రభుత్వం ఆసుపత్రికి పంపించారని. వైద్యులు పెద్దకడబూరు పోలీస్టేషన్ కు వెళ్ళండని నాతోచెప్పడం జరి గిందని ఆయన చెప్పారు. అలాగే నా కుమారుడు హరి తోపాటు వీరనాగుడుపై చర్యలు తీసుకోవాలని బాధితుడు రామన్న పెద్దకడబూరు పోలీసులను కోరారు.

## ప్లాస్టిక్ అనర్థాలను పూర్తిగా తొలగించాలి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ అనర్థాలను పూర్తిగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం స్వచ్ఛతపై ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ అనర్థాలను పూర్తిగా తొలగించి ప్లాస్టిక్ రహితంగా ఆళ్లగడ్డ పట్టణాన్ని తయారు చేయాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సురేంద్ర రెడ్డి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలకు సమాయత్తం కావాలి

**ఆర్లగడ్డ మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికలకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల అధ్యక్షతన జెసియస్ కన్వీనర్లతో, గృహ సారధులతో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులను ఉద్దేశించి దిశా నిర్దేశం చేయడం జరిగింది.రాబోయే ఎన్నికలకు నేటి నుంచే సమాయత్తం కావాలని..ప్రభుత్వం చేసిన ప్రతీ మంచి పనిని ప్రజలకు చేరవేయలన్నారు. రానున్న ఎన్నికలలో వైకాపా పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొందాలని దానికోసం అందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి, పుట్టాలమ్మ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య

సోమవారం | 02 అక్టోబర్ 2023

కాలం చెల్లిన భవనాలు

# భయం గుప్పిట్లో అధికారులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** స్వాతంత్రం వచ్చిన రోజుల్లో నిర్మించినటువంటి భవనాలు నేటికీ వివిధ కార్యాలయాల రూపంలో మండలంలో విధులు నిర్వహిస్తున్న భవనాలు ఉన్నాయి. ఆ భవనాలకు కాలం చెల్లిన చేసింది ఏమి లేక విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయాల్లో తమ విధులను నిర్వహించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని విధులు నిర్వహించాల్సింది. ఈ వైనం మండల కేంద్రమైన చాగలమర్రిలో దర్శనము ఇస్తాయి. నిత్యం ప్రజలతో అవసరమయ్యే విద్యుత్ కేంద్రము ఎప్పుడో 60 సంవత్సరాల కిందట నిర్మించిన పరిపాలనా భవనంలో ఇప్పటికీ విధులను కొనసాగిస్తున్నారు. భవనం శిథిలావస్థకు చేరినప్పటికీ రేపో మాపో భవనం కూలిపోయిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. మండల కేంద్రమైన చాగలమర్రిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఉన్న పరిపాలన భవనం పెచ్చులూడి పడుతున్న అందులో పని చేసే విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్, మరియు సిబ్బంది తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులను కొనసాగిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వ విద్యా వైద్యం కోసం, సచివాలయాల భవనాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, మండల కేంద్రంలో నిత్యం ప్రజల అవసరాలకు ప్రభుత్వ ఆదాయాలకు రాబడి వచ్చే విద్యుత్తు కార్యాలయం శిథిలావస్థకు చేరుతున్న పట్టించుకునే అధికారులే కోరువయ్యారు. ఈ కార్యాలయంలో పై వేసిన పెచ్చులు ఊడి పడుతున్న సంబంధిత సిబ్బంది అధికారులు అలానే విధులు కొనసాగించడం కొసమెరుపు. మండల కేంద్రంలో ప్రజలకు రక్షణ కోసం ప్రతిక్షణం ఉపయోగపడే రక్షక బటక నిలయం కూడా అప్పటి బ్రిటిష్ కాలం నాటి ధనాకారముగా కార్యాలయం ఉండేది. స్వాతంత్రం అనంతరము పోలీస్ స్టేషన్గా మార్చి ఆ భవనమును ప్రజల అవసరం కోసం, రక్షణ కోసం గ్రామ మధ్యలో ఉండడంతో ప్రస్తుతం పోలీస్ స్టేషన్ విధులను కొనసాగిస్తున్నారు. ఈ భవనం కూడా పూర్తి శిథిలావస్థకు చేరింది. అయినా కూడా విధులు నిర్వహించడం గమనార్హం. ఇదే వైనం ఓ జితాండాలోని ప్రభుత్వ పాఠశాల కూడా పెచ్చులూడి శిథిలావస్థకు చేరింది. నాడు నేడు కింద శిథిలావస్థకు చేరిన భవనాలను ఇప్పటి ప్రభుత్వం రూపురేపకులు మార్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలను చేస్తున్నప్పటికీ మండలంలోని ఓ జి తండాలో శిథిలావస్థకు చేరిన పాఠశాలను మెరుగుపరచకపోవడం కోసమేరుపు, ఇలాగే ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరినప్పటికిని అదే కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు భయం గుప్పెట్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా శిథిలావస్థకు చేరిన పాఠశాలలను, విద్యుత్ కార్యాలయమును, స్థానిక పోలీస్ స్టేషను రూపు రేఖలు మార్పు చేయాలని పలువురు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన చేరిన విద్యుత్తు కార్యాలయం





## మత్స్యకారులకు అండగా తెలుగుదేశం : టి.జి భరత్

### టి.జి భరత్‌ను కలిసిన కర్నూలు సిటీ మత్స్యకార సంక్షేమ సంఘం నేతలు

### వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపుకు కృషి చేస్తామన్న మత్స్యకారులు



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ హామీ ఇచ్చారు. కర్నూలు సిటీ మత్స్యకార సంక్షేమ సంఘం నేతలు మౌర్య ఇన్ లో టి.జి భరత్ ను కలిశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన 217 జీవో ద్వారా తమకు తీరని అన్యాయం జరిగిందని ఈ సందర్భంగా వారు టిజి భరత్ తో మొరపెట్టుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ తమకు మద్దతుగా వచ్చిన మత్స్య కారులకు ధన్యావాదాలు తెలిపారు. చంద్రబాబు నాయుడు ముందు చూపుతో ఆలోచించే నాయకుడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే మత్స్యకారులకు మంచి జరిగేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. మత్స్యకారుల ఇబ్బందులను పార్టీ అధిష్టానంకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. కర్నూలులో తాను గెలవగానే ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తానని చెప్పారు. మత్స్యకార యువతకు కూడా స్థానికంగా ఉద్యోగాలు లభించేలా పరిశ్రమలు తీసుకువస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ కర్నూలు సిటీ మత్సకార సంక్షేమ సంఘం కర్నూలు సిటీ గౌరవ సలహాదారులు రిటైర్డ్ ఎమ్మార్వో రామన్న , బ్యాంకు లక్ష్మన్న (తెలుగేరి), నగర అధ్యక్షులు ఆనంద్ రాజ్ బాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కదిరి రమేష్, వైస్ ప్రెసిడెంట్ జలగరి వెంకటేశ్వర్లు, వెంకట శివ, ప్రధాన కార్యదర్శి నాగ రమణ, జాయింట్ సెక్రెటరీ టీకయ్య, సుదర్శన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంబాబు, ఈసీ మెంబర్స్ జలగరి రమణ, పాములేటి, గవర్నమెంట్ ప్రెస్ శ్రీనివాసులు , మధు, అంజి, చందు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై పప్పుశెనగ విత్తనాలు పంపిణీ

### హాజరైన ఎమ్మెల్యే కాటసాని



**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,కల్లూరు మండలం లక్ష్మీపురంలో రాయితీపై పప్పు శెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమానికి మన ప్రియతమ నాయకులు,పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల మీద జగనన్న చూపిస్తున్న ప్రేమ మళ్ళీ రాజశేఖర్ రెడ్డి గారిని గుర్తు చేసిందని ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని ప్రభుత్వ పని తీరును ప్రశంసించారు. ఈకార్యక్రమంలో లక్ష్మీపురం కార్పొరేటర్ నారాయణరెడ్డి,పెద్దపాడు శ్రీధర్ రెడ్డి,కర్నూలు జిల్లా కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి,కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి,కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి,కల్లూరు మండల జేసిఎస్ కన్వీనర్ కేశవరెడ్డి,లక్ష్మీపురం సత్యం రెడ్డి,మాజీ సర్పంచ్ బాబు, నడిపెన్న, కృపానందం, సుంకన్న,గోపాల్, మండలంలోని గ్రామంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రంగస్థల కళాకారులు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని రంగస్థల కళాకారులు గుర్తింపు కార్డుల కోసం అక్టోబర్ 7వ తేదీ లోపల తమ దరఖాస్తులను సమర్పించాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి విజయకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని కళాకారులకు కొత్తగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈ మేరకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు.

వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధితోనే

## తెలుగు రాష్ట్ర సుస్థిరత సాధ్యం

- పాలకుల కుటిల రాజకీయాలతో అధ్వాన్నంగా సాగునీటి వ్యవస్థ
- మరమ్మతులకు నోచుకోని ప్రాజెక్టులు
- సీమ నీటిపై విస్తృత స్థాయి రైతు సదస్సు
- త్యాగధనులను స్మరించుకుందాం
- సమితి అధ్యక్షులు బొజ్జా దశర థరామిరెడ్డి



పొట్టి శ్రీరాములు విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి తోనే నూతన తెలుగు రాష్ట్ర సుస్థిరత సాధ్యమని భావించి రాయలసీమ హక్కుల పత్రం శ్రీభాగ్ ఒడంబడికను రూపొందించి ఆంధ్ర రాష్ట్ర సాధనకు బాటలు వేసిన మహనీయులను, తెలుగు రాష్ట్రం కోసం అమరులైన పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, వైయస్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్ రావు, శ్రీహరి, రాముడు, రాఘవేంద్ర, షణ్ముఖ, ఈశ్వరరెడ్డిలు నివాళులర్పించారు. అనంతరం నేషనల్ పీజీ కళాశాలలో రాయలసీమ సాగునీటి ప్రస్తుత పరిస్థితిపై విస్తృత స్థాయి రైతు సదస్సును ఏర్పాటు చేశారు. వైయస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో రాయలసీమ సాగునీటి వ్యవస్థ తీరు తెన్నుకు వివరించారు. నూతన ప్రాజెక్టుల నిర్మాణం అటుంటి, మరమ్మతులు నోచుకోకుండా రిజర్వాయర్లు ఉన్నాయని తెలిపారు పాలకులు తమ రాజకీయ లబ్ధికోసం రాయలసీమ నీటి హక్కులను కూడా తాకట్టు పెడుతున్నారన్నారు. రాయలసీమ సాగునీటి పరిస్థితి అధ్వాన్నంగా మారిందని ఇది ఇలాగే కొనసాగితే రాయలసీమ ప్రాంతం కనుమరగవుతుందన్నారు. రాయలసీమ వినాశనం దిశగా జరుగుతున్న అంశాలకు వ్యతిరేకంగా పోరాటానికి రాయలసీమ సమాజం యావత్తు సిద్ధం కావాలతని పిలుపునిచ్చారు. రాయలసీమలోని అన్ని రంగాలలోని ప్రజలు రాయలసీమ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించే దిశగా రాయలసీమ సాగునీటి అవగాహన చేతి పుస్తకంలోని వివిధ అంశాలను ఈనెల 3 నుంచి పక్షం రోజులు సోషల్ మీడియా ద్వారా విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో మహిళా రైతు నాయకురాలు న్యాయవాది శ్రీదేవి, శ్రీహరి, హుశేని, బాలీశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ శివరామిరెడ్డిలతో పాటు సీమ హక్కుల సాధనకు చేపట్టాల్సిన అంశాలపై కీలకమైన అంశాలు ప్రస్తావించారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్, ప్రముఖ రైతు నాయకులు నాగేంద్రనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు.

చంద్రబాబు జైలుకెళ్లడంతో..

## టీడీపీకి ప్రజల మద్దతు కరువు

- ఆదోని అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధం
- వైసిపి నాయకుల సవాల్

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఏపీ స్కిల్ డెవలప్మెంట్ అవినీతి కేసులో టిడిపి అధినేత చంద్రబాబు జైలుకు వెళ్లడంతో ప్రజలు ఛీదరించుకుంటున్నారు. దీంతో చంద్రబాబుకు, తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి మద్దతు కరువైందని ఆదోని పట్టణ వైయస్సార్సీపి అధ్యక్షుడు బి. దేవా, వైసిపి నాయకులు సింహం నాగేంద్రలు విమర్శించారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్సీపి పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోనిలో తెలుగుదేశం పార్టీ వాళ్లు రిలే నిరాహార దీక్షల పేరిట సీఎం జగన్మోహన్ రెడ్డిపై విషం చిమ్మడానికి, అదేవిధంగా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ అవినీతి కేసులో ప్రజాధనాన్ని కాజేసి అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబుకు భజనలు చేయడానికే ఈ దీక్షా శిబిరాలను ఏర్పాటు చేసుకున్నట్లు ఎద్దేవ చేశారు. ఒకప్పుడు చంద్రబాబు రెండు ఎకరాల నుంచి లక్షల కోట్ల రూపాయలకు ఎలా అధిపతి అయ్యాడో టిడిపి నాయకులు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో ఈ రాష్ట్రాన్ని దున్నపోతుల్లా పాలించి అడ్డ గాడిదలలా అడ్డంగా దోచుకున్నవారే అదే దున్నపోతులకు, గాడిదలకు వినతి పత్రాలు అందజేయడం విడ్డూరంగా ఉందన్నారు. పిల్లనిచ్చిన సొంత మామ ఎన్టీఆర్ ని వెన్నుపోటు పొడిచి ఆ పార్టీని లాక్కొన్న చంద్రబాబు అనుయాయులే మళ్లీ ఈరోజు అదే ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్షలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. 2014 నుంచి 2019 వరకు, పోలవరం నుంచి నిన్నటి స్కిల్ డెవలప్మెంట్ కేసు వరకు చంద్రబాబు అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని ఆరోపించారు. చంద్రబాబు బయటకు రావాలంటే రాష్ట్రంలోనో, ఆదోనిలోనో పోరాటాలు రిలే దీక్షలు చేస్తే సరిపోదని, చంద్రబాబుకు దమ్ముంటే న్యాయస్థానాల్లో పోరాటాలు చేసి తన నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. టిడిపి నాయకుడు భాస్కర్ రెడ్డి ఆదోని అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆదోని అభివృద్ధి అంటే కేరాఫ్ అడ్రస్ సాయిప్రసాద్ రెడ్డి అన్న సంగతి అందరికీ తెలుసన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, పాల్ టెక్నిక్ కాలేజీ ఏర్పాటు, పట్టణంలో రోడ్లు, పార్కులు, త్రాగునీరు, వాడ వాడలా సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి ఆదోనిని అందంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డికే దక్కిందని పేర్కొన్నారు. ఎవరు ఏమి చేశారో ఆదోని అభివృద్ధిపై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని టిడిపి నాయకులకు వారు సవాల్ విసిరారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి, ఆదోని ఎమ్మెల్యేగా సాయిప్రసాద్ రెడ్డిల ప్రభంజనాన్ని ఎవ్వరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. తాయన్న, ఆంధ్ర లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

# వైసిపి అరాచక పాలనలో రాష్ట్ర ప్రగతి గోవిందా.!

- టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు
- చంద్రబాబును విడుదల చేయాలంటూ అరగుండుతో నిరసన
- టిడిపి రిలే నిరాహార దీక్షకు మాల మహానాడు సంఘీభావం

**ఆదోనిటౌన్, మేజర్‌న్యూస్:** వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అదోగతి పాలయ్యిందని టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి విమర్శించారు. మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో ఆదివారం టిడిపి రిలే నిరాహార దీక్షలు 19వ రోజుకు చేరుకుంది. టిడిపి చేపట్టిన రిలే దీక్షా శిబిరం దగ్గరికి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి చేరుకున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని మించిన అవినీతిపరుడు ఈ దేశంలో మరెవ్వరూ లేరని ఆరోపించారు. చంద్రబాబు అంటేనే వేలాదిమంది యువతకు 'స్కిల్ డెవలప్మెంట్' అయ్యింది.. కానీ అదే జగన్మోహన్ రెడ్డి రాకతో 'కిల్ డెవలప్మెంట్' అయ్యినట్లయ్యిందని కోట్ల ఎద్దేవ చేశారు. మాజీ ఎమ్మెల్యే కె. మీనాక్షినాయుడు మాట్లాడుతూ గత పాదయాత్రలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నిటినీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ల కాలంలో తుంగలోకి తొక్కింది. దీంతో వైసిపి ప్రభుత్వం


రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న కోట్ల

అరాచక పాలన వలన అభివృద్ధి కుంటుపడి అన్ని రంగాలలో రాష్ట్ర ప్రగతి గోవిందా.. గోవిందా.! అంటూ మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు చేతులు పైకెత్తి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ రిలే దీక్షలకు ఆదోని మాల మహానాడుకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి వారి సంఘీభావాన్ని తెలియజేశారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు, వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చాగి రాము, అంబేద్కర్ నగర్ రంగస్వామిలు రోడ్డుపై అర గుండు గీయించుకుని నిరసన ప్రదర్శనలు చేశారు. పోలవరం గోవిందా, ప్రతి యేటా జాబ్ క్యాలెండరు గోవిందా, ప్రత్యేక హోదా గోవిందా, రాష్ట్ర రాజధాని గోవిందా, బాబాయి హత్య కేసు గోవిందా, మద్యపాన నిషేధం గోవిందా, సీపీఎస్ రద్దు గోవిందా, 45 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ గోవిందా, జగన్ పరిపాలన గోవిందా, రాష్ట్ర అభివృద్ధి గోవిందా అంటూ సీఎం జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఆధారాల్లేని కేసులు పెట్టి జైల్లో ఉంచిన చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని వారు


వైసీపీ ప్రభుత్వ తీరుపై మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు.

డిమాండ్ చేశారు. ఏ తప్పు చేయని మాజీ సీఎం చంద్రబాబును అన్యాయంగా అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత విడుదల అయ్యేంతవరకు తాము న్యాయమైన పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. కర్నూలు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, రామస్వామి, బుద్ధారెడ్డి, మారుతి నాయుడు, సిద్ధార్థ నాయుడు, తిమ్మప్ప, జేబీ గార్డెన్ రంగన్న, బాలాజీ, మదిరే వీరేష్, లక్ష్మీనారాయణ, చాగి మల్లి, వీరేంద్ర, శ్రీనివాస ఆచారి, ఆరెకల్లు రామకృష్ణ, నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సైకో ప్రభుత్వానికి కాలం చెల్లింది

### డోన్ టీడీపీ ఇంచార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు అక్రమ అరెస్ట్ తో సైకో ప్రభుత్వానికి కాలం చెల్లింది అని డోన్ టీడీపీ ఇంచార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ బాబు తో మేము సైతం అంటూ ఆదివారం డోన్ మండలం, మల్లెంపల్లె , లక్ష్మీంపల్లె గ్రామ టిడిపి నాయకులు, రైతులు, ప్రజలు "రిలే నిరాహారదీక్షలో" కూర్చున్నారు. ఈకార్యక్రమం డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ ,జిల్లా బీసీ కమిటీ నాయకులు మల్లెంపల్లె జయ్యన్న అధ్యక్షతన జరగగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ లు దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపారు. సిఎం డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. నంద్యాల జిల్లా బీసీ కమిటీ నాయకులు మల్లెంపల్లె జయ్యన్న, ఎస్పీ సుంకన్న, సుంకన్న యాదవ్, జనార్ధన్, రామకృష్ణ, ఎల్లరంగడు, సురేష్, శ్రీనివాసులు, సుధాకర్,రవి, క్రిష్ణుడు,తదితరులు దీక్షలో కూర్చోగా డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, గోవిందరెడ్డి మరియు డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

## పేదల ఇళ్ళను కూల్చివేసిన అసమర్ధ ప్రభుత్వం

- అర్ధరాత్రి అచ్చొచ్చిందా....
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం పేదలపై పగపట్టిందని కూల్చివేత తప్ప అభివృద్ధి చేయలేని కూల్చివేత తప్ప అభివృద్ధి చేతకాని అసమర్ధత ముఖ్యమంత్రి మన రాష్ట్రాన్ని పరిపాలించడంతో పాటు మన దుస్థితి ఇలా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్ ఆరోపించారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని బొగ్గులైన్ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న పేద ప్రజల నివాసాలను జేసీబీలతో పడగొట్టడం తగదని నిరంకుశత్వ ధోరణితో మహిళలు కన్నీళ్లు పెట్టుకున్న కనికరించకుండా బాధితులను , టీడీపీ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం దారుణమన్నారు. జగన్ పరిపాలన అర్ధరాత్రిళ్లు అచ్చొచ్చినట్లుగా కనిపిస్తున్నదని ఎద్దేవా చేశారు. పట్టాలు ఇచ్చి స్థలం చూపించలేని స్థాయిలో ఎమ్మెల్యే ఉండడం నంద్యాల ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న దౌర్భాగ్యమన్నారు. బొగ్గులైన్ వాసులకు కూల్చివేసిన వాటికి నష్టపరిహారం చెల్లించి స్థలాలు ఇచ్చి


బొగ్గులైన్ నిర్వాసితులతో మాట్లాడుతున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఫరూక్

మౌళిక సదుపాయాలు కల్పించి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేకుంటే న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, గోవింద్, సుధబూఖర్, మిద్దె హుశేని, ఇలియాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న హామీ నిజమేనా..?

- ఆలూరు సీటు బొజ్జమ్మకేనా..?
- మహిళా కోటా కలిసొచ్చేనా..
- ఆలూరు సీటుపై ఎవరి ధీమా వారిదే..
- అయోమయంలో కార్యకర్తలు..


జయరాం


హిమవర్శిణిరెడ్డి

**దేవనకొండ మేజర్ న్యూస్ :** సీనియర్ నేత దివంగత వెంకటప్ప నాయుడు వారసురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మకు రానున్న అసెంబ్లీ సీటు దక్కేనా అంటూ ఆలూరు నియోజకవర్గ ప్రజలు చర్చించు కుంటున్నారు. గత కొన్నేళ్లుగా టిడిపి పార్టీలో ఉన్న బొజ్జమ్మ తన తండ్రి నాయుడు వారసురాలుగా 1996లో మొదటిసారి కప్పట్రాళ్ల గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం తన తండ్రి మరణానంతరం దేవనకొండ మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు ఆహ్వానం మేరకు తన భర్తతో కలిసి దేవనకొండ మండల రాజకీయాలలోకి ప్రవేశించింది. ఇందులో బాగంగానే 2014 ఎన్నికలలో టిడిపి నుండి బొజ్జమ్మ ఆస్పరి జడ్పీటిసీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆమె భర్త రామచంద్రనాయుడు దేవనకొండ మండల యంపిపిగా పదవులు చేపట్టారు. అనంతరం 2015లో రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్‌గా టిడిపి అధిష్ఠానం బొజ్జమ్మను నియమించింది. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బొజ్జమ్మ 2019 ఎన్నికల నుండి టిడిపి పార్టీకి దూరంగా ఉన్నారు. అంతే కాకుండా నాటి ఎన్నికలలో వైయస్సార్ అభ్యర్థి గుమ్మనూరు జయాంకు మద్దతిస్తూ వైకాపాకు దగ్గరయ్యారు. అయితే జయరాం గెలిచి మంత్రి పదవి చేపట్టిన తర్వాత కొన్ని పరిస్థితుల కారణంగా ఆనయకు కూడా దూరమయ్యారు. ఈ విషయాలన్నీ గమనిస్తున్న వైకాపా పెద్దలు ఆలూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి వాల్మీకీ సామాజిక వర్గాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పావులు కదిపి పార్టీలోకి రావాలని వస్తే మంచి భవిష్యత్తును చూస్తావని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే గత కొన్నేళ్లుగా తమ కుటుంభం టిడిపిలో ఉన్న పరిస్థితులను ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన వారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చారంటే తమకు మంచి భవిష్యత్తు ఉంటుందనే భావనతో ఎట్టకేలకు 2023 జూలై 19న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో తన భర్త రామచంద్రనాయుడుతో కలిసి వైకాపాలో చేరడం జరిగింది. ఆ సమయంలో కూడ ముఖ్యమంత్రి మీకు నేనెప్పుడూ అండగా ఉంటానని తగిన న్యాయం చేస్తానని హామీ ఇస్తూ వారి భద్రత కొరకు ప్రభుత్వ గన్‌మెన్‌లను కేటాయించారు. దీంతో నాటి నుండి నేటి వరకు రానున్న ఎన్నికలలో బొజ్జమ్మకు ఆలూరు సీటు ఖాయమని


ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో బొజ్జమ్మ.

ఇందులో బాగంగానే ముందుగా గన్‌మెన్‌లను నియమించారని పలువురు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉందులో బాగంగా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ రిజర్వేషన్ 2029 నుండి అమలులోకి వస్తుందని తెలిపినప్పటికీ ఆలూరు నియోజక వర్గం నుండి మహిళా కోటాలో పైగా వాల్మీకీ సామాజిక వర్గం కాబట్టి ఆలూరు సీటు బొజ్జమ్మకేనంటూ జోరుగా చర్చించు కుంటున్నారు. అయితే గుమ్మనూరు వర్గం వారు మాత్రం జయరాం ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎక్కడా ఏ ఒక్క ఘర్షణలు జరుగకుండా చూస్తున్నారని కాబట్టి ఏది ఏమైనా రానున్న ఎన్నికలలో తిరిగి జయరాంకే సీటు ఖాయ మంటున్నారు. మరో వైపు చిప్పగిరి జడ్పీటిసీ సభ్యులు విరుపాక్షి,తెర్నేకల్ నుండి మాజీ ఎమ్మెల్యే నీరజా రెడ్డి వారసురాలిగా హిమవర్శిని రెడ్డి,సురేంద్ర రెడ్డి,మధుసూధన్ రెడ్డిలు ఆలూరు సీటును ఆశిస్తున్నవారిలో ఉన్నారు. ఎవరికి వారే ఆలూరు సీటు తమకంటే తమకేనని ఆయా అభ్యర్థులు ప్రచారం చేస్తుండగా కార్యకర్తలు మాత్రం అయోమయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా బొజ్జమ్మకు బలమైన కారణం నాయుడు వారుసురాలుగా ఉండటమే కాక బిసిలోని వాల్మీకీ సామాజిక వర్గానికి చెందడంతోపాటు గత ంలో టిడిపి పార్టీలో ఉంటూ వారు చేసిన అవినీతిరహిత రాజకీయాలను గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని పైగా జిలాల్లలోని వైకాపా ఎమ్మెల్యేల మద్దతు కూడ బొజ్జమ్మకే ఉందని ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. మరి ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దసరా నుండి ప్రజాశీర్వాద యాత్ర చేపట్టి ఆయా జిల్లాలలో ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటిస్తారని పలువురు చర్చించుకుంటున్నారు. మరి దసరా తర్వాత ఏమి జరుగుతుందో వేచి చూడాలి.


విరుపాక్షి


సురేంద్రరెడ్డి


మధుసూధన్ రెడ్డి

### హొళగుందలో ముందుకు సాగని

# జగనన్న గృహ నిర్మాణాలు

★ వివిధ దశలో అర్ధాంతరంగా ఆగిన గృహాలు.. థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ జాడ ఎక్కడ..?

★ నిర్మాణాలను ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నిస్తున్న లబ్ధిదారులు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుందలోని కడ్లేమాగి రస్తాలో జగన్న కాలనీలో ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న గృహ నిర్మాణాలు ముందుగు సాగడంలేదని లబ్దిదారులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా లబ్దిదారులకు ఇంటి స్థలాలను కేటాయించి గృహాలను మంజూరు చేసింది. ఒక ఇంటికి లక్షా 80 వేల రూపాయిలు కల్పించింది. కొంతమంది లబ్దిదారులు ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో పాటు మిగిలిన డబ్బులను వేసుకుని గృహాలను నిర్మించుకుంటున్నారు. చాలామంది లబ్దిదారులు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు ఎందుకు సరిపోవని చెప్పారు. ఇండ్లను నిర్మించుకోవడానికి ముందుకు రాలేకపోయారు. దింతో అధికారులు థర్డ్ పార్టీ కంట్రాక్టర్‌లను ఏర్పాటు చేయడంతో లబ్దిదారులు థర్డ్ పార్టీ కంట్రాక్టర్‌లకు అప్పగించారు. వారు బేస్‌మెంట్, వివిధ దశల వరకు నిర్మించి



జగనన్న కాలనీలో బెస్‌మెంట్ దశలో ఆగిపోయిన గృహ నిర్మాణాలు

వదిలేశారు. దాంతో నిర్మాణాలు ఆర్ధాంతరంగా ఆగిపోయాయి. నిర్మాణాలు ఆగిపోయి నెలల గడుస్తున్నా థర్డ్ పార్డీ కంట్రాక్టర్ ఎక్కడ ఉన్నారో వారి జాడ ఏక్కడో అర్ధంకావడం లేదు. ఈ విషయాన్ని సంభంధిత అధికారులను సంప్రదిస్తే వారు ఒక్క చోట కాదు పలు చోట్ల నిర్మాణాలు చేపడుతున్నారని వస్తారు పనులు మొదలు పెడుతారని అధికారులు లబ్దిదారులకు సమాధానం చెబుతున్నారు. ఆదేవిధంగా చాలా ఇండ్ల నిర్మాణం బెస్‌మెంట్ దశలోఉన్నాయని బెస్‌మెంట్‌కు నల్లమట్టిని వేశారు వెంటనే తోలగించి గ్రావెల్‌ను వేయాలని లబ్దిదారులు డిమాండ్ చేస్తున్నారు.ఇండ్ల నిర్మాణం కూడా నాణ్యతగా నిర్మించాలని అంటున్నారు. కాలనీలో బ్రిడ్డి ముక ద్వారాన కొత్త బోరు వేశారు కానీ దానికి అధికారులు మోటార్ భిగించడం మరిచిపోయారు. దింతో క్యూరింగ్ చేసుకునేందుకు లబ్దిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు కావస్తుందని ఇండ్ల నిర్మాణంలో ఎక్కడ పురోగతి జరిగిందని లబ్దిదారులు ప్రశ్మిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జగనన్న కాలనిలో నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణాలను త్వరగతిగా నిర్మించి వెంటనే పూర్తీ చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## న్యాయమూర్తులతో ముఖాముఖి



**కర్నూల్‌లీగల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయస్థానాల ఆదేశాల మేరకు పోర్టు పోలియో జడ్జి జస్టిస్ కృష్ణమోహన్ నేతృత్వంలో నోడల్ అధికారి కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జిల్లా కోర్టు హాల్లో కర్నూలు జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న న్యాయమూర్తులకు ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఆయా కోర్టులలో ఉన్న కేసుల వివరాలను న్యాయమూర్తులను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలపై ప్రత్యేకంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న న్యాయమూర్తులతో న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకటనాగశ్రీనివాసరావు ముఖాముఖి కార్యక్రమానికి కోఆర్డినేషన్ చేశారు. ముఖామఖీ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాయ మూర్తులందరూ హాజరయ్యారు.

### నేడు మహాత్మగాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రి

## జయంతి వేడుకలు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మహాత్మగాంధీ, లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతిని నిర్వహిస్తున్నట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగుప్త ఆదివారం తెలిపారు. ముందుగా పార్టీ కార్యాలయంలో నాయకులు చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కార్యకర్తల సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

### అక్టోబర్1న ఆంధ్రప్రదేశ్ అవతరణ

## దినోత్సవం నిర్వహించాలి



నిరసన తెలుపుతున్న దృశ్యం

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ స్పూర్తితో అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అక్టోబర్ 1వతేదీన నిర్వహించాలని రాయలసీమ విద్యావంతుల వేదిక డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని పూలబజారు వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద వేదిక కన్వీనర్ అరుణ్ అధ్యక్షతన ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో రాజధాని నగరం ఏర్పాటు చేశారన్నారు. అయితే తెలంగాణ ప్రాంతం ఆంధ్ర రాష్ట్రంలో కలవడంతో రాజధాని నగరం హైదరాబాద్‌కు తరలిపోయిందన్నారు. దీంతో రాయలసీమ ప్రాంతం పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. వెంటనే రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, సీమక్రిష్ణ, భాస్కర్‌రెడ్డి, మనోహరమాణిక్యం, సుంకన్న, తూర్పాటి మనోహర్, సుబ్బరాయుడు, రత్నంఏసేపు, జానీ, వెంకటేష్ పాల్గొన్నారు.

## అపోహలు వీడి ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి



రక్తదానం చేస్తున్న డాక్టర్ ఆలీబాషా

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రక్తదానంపై అపోహలు విడనాడి ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, డాక్టర్ వినోద్‌కుమార్, ఆయుర్వేద వైద్యులు అలీబాషాలు అన్నారు. ఆదివారం లయన్స్‌క్లబ్, డాక్టర్ అలీబాషా ఆయుర్వేద పంచకర్మ, యోగా చికిత్సాలయం ఆధ్వర్యంలో విజయ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ చంద్రమోహన్, మేడా చంద్రశేఖర్‌లతో పాటు 30మంది రక్తదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు విడనాడి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అలీబాషా ఆయుర్వేద ఆసుపత్రి నిర్వాహకురాలు రాధిక, లయన్స్‌క్లబ్ కార్యదర్శి సోమేశ్వర, నాగరాజు, కోశాధికారి నాగరాజు, పవన్‌కుమార్, విజయబ్లడ్ బ్యాంక్ టెక్నిషియన్స్ ప్రవీణ్, భరత్, కల్యాణ్, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

## అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

### -శ్రీశైలం అటవీశాఖ రేంజర్ నరసింహులు
### -మండల పరిధిలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** అడవులు, వన్య ప్రాణుల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని శ్రీశైలం రేంజ్ అధికారి నరసింహులు,సెక్షన్ ఆఫీసర్ మదన్ అన్నారు.స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం అటవీశాఖ ఆధ్వర్యంలో కార్యాలయం పరిసరాల్లో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీ శాఖ సిబ్బందిచే పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అలాగే మండల పరిధిలో పలు కళాశాలలో వేరువేరుగా స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా సమాధానం చేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.హుస్సేన్ భాష ఆదేశాలతో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు సిబ్బంది శ్రమదానం చేశారు.ఐటీడీఏ పరిధిలోని ప్రతిభా పాఠశాల నందు ఆదివారం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా విద్యాలయంలోని పరిసరాలను విద్యార్థులు,బోధన,బోధనేతర సిబ్బంది శుభ్రం చేశారు.ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్జీ.కిషోర్ బాబు మాట్లాడుతూ వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే అందరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత పాటిస్తూ ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. స్వచ్ఛత-పరిశుభ్రతలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు శ్రీశైలం మండల బిజెపి నాయకులు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

### పరిసరాల పరిశుభ్రతకు

## అందరూ కృషి చేయాలి : చల్లా రఘునాథరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చల్లా రఘునాథ రెడ్డి

**అవుకు, మేజర్‌న్యూస్ :** గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అవుకు పట్టణ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఆదివారం స్థానిక గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అంటు వ్యాధుల బారిన పడకుండా ఉంటారని అంతేకాకుండా చక్కగా ఆరోగ్య పరిరక్షణ కూడా చేసుకోవచ్చని అన్నారు. ప్రజలు మురికి నీరు చెత్తా చెదారం వంటి వాటిని ఎక్కడంటే అక్కడ పడేయకుండా జాగ్రత్తగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందా గుర్రమ్మ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్వినీ కుమార్, ఆశా వర్కర్లు, ఎ.ఎన్.ఎంలు, తహశీల్దార్ బి. శ్రీనివాసులు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది గ్రామ పారిశుధ్య సిబ్బంది పలువురు ప్రజలు పాల్గొన్నారు.

### స్వచ్ఛతా హి సేవలో చీపుర్లు పట్టుకున్న

## అధికారులు, నాయకులు

**పాములపాడు మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు స్వచ్ఛతా హీ సేవా మండలంలో ఘనంగా నిర్వహించారు. అధికారులు ఆత్మకూరు ఆర్డీవో దాసు మండల పరిధిలోని కొత్త భానుకచెర్ల గ్రామంలో కార్యక్రమం లో భాగంగా 80సంవత్సరాల వృద్ధులకు శాలువాలతో సత్కరించారు నాయకులు, స్వచ్ఛందంగా పాల్గొన్నారు. వైసిపి మండల ఇన్చార్జ్ రామలింగేశ్వర్ రెడ్డి తుమ్మలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని పిచ్చి మొక్కలను కార్యకర్తలతో కలిసి తొలగించారు రహదారులను పరిశుభ్రం చేశారు. చుట్టు పక్కల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చని తెలిపారు. నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పటాన్ బాబు, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

### – పారిశుధ్య కార్మికులను సన్మానించిన ఎంపీడీవో, ఇఓఆర్డీ, సర్పంచ్



పార్నపల్లె పారిశుద్య కార్మికులను సన్మానిస్తున్న ఎంపీడీవో, ఇఓఆర్డీ, సర్పంచ్

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను అలవర్చుకోవాలని మండల ఎంపీడీవో వాసుదేవ గుప్తా, ఇఓఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగంగా బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలతో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో భాగంగా పార్నపల్లె గ్రామంలో పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న వారిని సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, ఉప సర్పంచ్ రామలింగేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి పిలుపు మేరకు గాంధీ జయంతికి ఘనమైన నివాళిగా ప్రతి గ్రామంలో స్వచ్ఛత హీ కార్యక్రమాన్ని నిర్వహించామని, ప్రతి గ్రామంలో పని చేస్తున్న పారిశుద్య కార్మికులను సన్మానించినట్లు తెలిపారు. గ్రామంలో అక్కడక్కడ ఉన్న పిచ్చి మొక్కలను చెత్తను, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించి నట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తెలి పారు. అనంతరం సచివాలయాల్లో పారిశుద్య సిబ్బందిని సన్మా నించారు. ఈ స్వచ్ఛత హీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుబ్బారావు, వెంకట రాముడు, సునీత, సుజాత, ఆయేషా, శేష కుమారి, సచివాలయ సిబ్బందితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయంలో ఒకే ఒక్కడు

- అనారోగ్యంతో సెలవులపై డిటి
- వేధిస్తున్న సిబ్బంది కొరత ... జిల్లా అధికారుల చర్యలు శూన్యం

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గత కొన్ని నెలలు బండిఆత్మకూరు మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుంది. సిబ్బంది కొరతపై పలు మార్లు జిల్లా అధికారులకు వివిధ కార్యక్రమాలలో ఎన్ని విజ్ఞప్తులు చేసినా వారి నుంచి కనీసం కదలికలు కనిపించడం లేదు. కార్యాలయంలో రీసర్వే డిటి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్ల సిబ్బంది కొరత వేధిస్తుంది. మండల రెవెన్యూ కార్యాలయ బాధ్యతలను తహశీల్దార్, డిటిలు నిర్వహిస్తూ వస్తున్నారు. 15 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి ప్రజా సమస్యలు, భూ సమస్యలతోపాటు



విధులు నిర్వహిస్తున్న బండిఆత్మకూరు తహశీల్దార్ రవికుమార్ (ఫైల్‌ఫోటో)

ప్రజల సమస్యలను మరియు కార్యాలయ విధులను నిర్వహించడం వీరికి కత్తి మీద సాములా తయారైంది. పని భారం పెరగడంతో రెవెన్యూ సిబ్బంది అనారోగ్యానికి గురి కావాల్సిన పరిస్థితి రెవెన్యూ కార్యాలయంలో ఏర్పడింది. ఇప్పుడు మండల కార్యాలయ బాధ్యతలను తహశీల్దార్ రవికుమార్ ఒక్కరే నిర్వహించాల్సి వస్తుంది. ఒక వైపు సిబ్బంది కొరత కష్ట తరమయితే మరో వైపు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనడం ఇంకొక్క వైపు జిల్లా అధికారులు విసిలతో సిబ్బందిపై తీవ్ర స్థాయిలోనే పని భారం ఉంది. వివిధ కార్యక్రమాల్లో జిల్లా ఉన్నతాధికారుల నుంచి ప్రొగ్రెస్ విషయంలో మండల రెవెన్యూ అధికారులపై ఒత్తిడి ఉన్నా సిబ్బంది కొరతను నివారించడానికి జిల్లా అధికారుల చర్యలు శూన్యమని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది లేకుండా పాలన ఎలా కొనసాగిస్తారో జిల్లా అధికారులకే తెలియాలని ప్రజా సంఘాల నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొనాలా, భూ రీ సర్వే స్టోన్ ప్లాంటేషన్ పరిశీలన సమీక్షించాలా లేక ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయాలో తెలియని పరిస్థితి బండిఆత్మకూరు తహశీల్దార్ పరిస్థితి అయింది. బండిఆత్మకూరు రెవెన్యూ కార్యాలయంలోని సిబ్బంది కొరతపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి మరి.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**కల్లూరు మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో కర్నూలు శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ పంక్షన్ హల్ నందు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, 29వ వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. . ఈ కార్యక్రమమునందు ఈ క్రింద కనబరిచిన వైద్యులు ఉచితంగా సేవలు అందించినారు. డా వై సత్య నారాయణ, డా సి ఆంజనేయులు, డా సి ఎ నగేష్ వర్మ, డా వై కృష్ణ మోహన్, డా డి సిద్దార్ధ రెడ్డి, డా ఆర్ సుశృత, డా డి శ్రీనివాసులు, డా డి ఆముక్త శ్రీ, ప్రజలకు వైద్య సేవలు చేసి మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో పన్నెండు వందల మంది ప్రజలు



వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమమునకు విచ్చేసిన వైద్యులకు మరియు ప్రజలకు అనఘా దత్త జ్ఞానబోధ సభ ట్రస్టు అధ్యక్షులు టిఎస్ రామకృష్ణ, శ్రీ దేవీ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం నందు ప్రకాష్, ఎన్ ప్రసాద్, రమాదేవి, అర్ సుజాత ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే చంద్రబాబు అక్రమ అరెస్టు

### – చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాజకీయ కక్షతోనే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, మాజీ మంత్రి దేవినేని ఉమా, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. టీడీపీ కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి టీజీ భరత్ ఆధ్వర్యంలో నగరంలోని ధర్నా చౌక్ వద్ద చేసిన బాబుతో నేను నిరాహార దీక్షలో ఆదివారం కర్నూలు పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షుడు జగదీష్, న్యాయవాదులతో కలిసి నిరాహారదీక్షకు కూర్చున్నారు. ఈ దీక్షకు కేఈ కృష్ణమూర్తి, దేవినేనిఉమా, సోమిశెట్టి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడు అన్నారు. అలాంటి నాయకుడిని రాజకీయ కక్షతోనే సైకో జగన్ అక్రమంగా అరెస్టు చేయించడం దారుణమన్నారు. చంద్రబాబు కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. భగవంతుడు జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలన్నారు. చంద్రబాబునాయుడు జైలులో ఉన్న కారణంగా నేడు తాను పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకోవడం లేదని కేఈ కృష్ణమూర్తి తెలిపారు. కావునా ఎవరూ కూడా తనకు శుభాకాంక్షలు తెలపడానికి రావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వై.నాగేశ్వరరావుయాదవ్, నాగరాజుయాదవ్, సోమిశెట్టి నవీన్, సత్రంరామక్రిష్ణుడు, రాజ్యలక్ష్మి, న్యాయవాదులు దాశెట్టి శ్రీనివాసులు, ప్రసాద్, శ్రీనివాసభట్, సుభాన్, మహబూబ్‌బాష, నాగముని, మోహన్‌బాబు, విక్రమ్‌సింగ్, గణేష్‌సింగ్, మహిళా న్యాయవాదులు జయలక్ష్మి, మాధవి,హరి, పోలూరు హరినాథ్‌చౌదరి, చంద్రశేఖర్, వెంకటరావు, మాదన్న, శేషన్న, తిరుపతయ్య, మదేశ్ రవికాంత్ పాల్గొన్నారు.



దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న దృశ్యం

## పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

### పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**కల్లూరు మేజర్ న్యూస్:** పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్ అని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలో దాదాపు 8 మందికి17,75,000, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన చెక్కులను సంబంధిత అర్హులకు ఎమ్మెల్యే కాటసాని అందజేశారు. ఆరోగ్యశ్రీ కింద వర్తించని రోగులకు చికిత్స చేయించుకున్న వారికి సీఎంఆర్‌ఎఫ్ కింద సీఎం ఆర్థిక సహాయం అందజేస్తున్నారన్నారు.



# పేదలపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు, తర్వాత మున్సిపల్ అధికారులు, చివరగా రోడ్లు భవనాల శాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు. మంచి నిద్రలో ఉన్న బొగ్గులైన్ నివాసులపై అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. బొగ్గులైన్‌లోని దుకాణాలను కూల్చివేసే ప్రక్రియను మొదలు పెట్టారు. బాధితులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. విషయం తెలియడంతో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అక్కడికి చేరుకొని బాధితుల పక్షాన నిలిచారు. కూల్చివేతను అడ్డుకున్నారు. పోలీసులు ఆయనను పోలీసుస్టేషన్‌కు తరలించారు. పేదలుకు పట్టాలు ఇచ్చి మౌళిక వసతులను కల్పించిన తర్వాత తొలగించాలని భూమా డిమాండ్ చేశారు. భూమాను అదుపులోకి తీసుకోవడంతో బాధితులు, టీడీపీ శ్రేణులు స్టేషన్‌కు చేరుకొని స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. పట్టాలు ఇచ్చారని, అక్కడ రోడ్లు లేవని ప్రస్తుతం ఆ స్థలాల్లో పంటల సాగు చేస్తున్నారని బాధితులు ఎక్కడికి వెళ్లాలని అధికార యంత్రాంగంతో భూమా వాదనకు దిగారు. నాలుగు రోజులు గడువు ఇస్తున్నట్లు అధికారులు హామీ ఇచ్చారు. ప్రత్యామ్నాయ మార్గం చూపించిన తర్వాతనే ఖాళీ చేయాలని లేని పక్షంలో బాధితుల పక్షాన నిలబడతామని భూమా హామీ ఇచ్చారు. దీంతో



భూమాను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు



భూమా అరెస్ట్‌ను అడ్డుకుంటున్న బాధితులు

బాధితులు ధర్నాను విరమిం చారు. వివరాల్లోకి వెళ్లితే... బొగ్గులైన్ ప్రాంతంలో పొరంబోకు స్థలాల్లో పేదలు గుడిసెలు వేసుకొని ఎన్నో ఏళ్ళ నుంచి నివాసం ఉంటున్నారు. ఆ ప్రాంతంలోని ఫ్యాక్టరీల్లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బొగ్గులైన్ ప్రధాన రహదారిలో కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటైంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. రహదారికి ఇరువైపుల పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. గత కొద్ది నెలల నుంచి గుడిసెల తొలగింపు ప్రక్రియ జరుగుతూ వస్తుంది. అందులో భాగంగా పేదలకు ఈ మధ్యనే ఇళ్ళ స్థలాలను



స్టేషన్ ఎదుట బాధితుల ధర్నా

ఇచ్చారు. అందులో గడువును పొందు పరచి ఆ లోగా ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలిచ్చారు. గడువు ముగిసిన బాధితులు ఖాళీ చేయకపోవడంతో అధికారులు తొలగింపు ప్రక్రియను ఆదివారం ఉదయం 4 గంటలకు మొదలు పెట్టారు. దుకాణాలను తొలగిస్తుండ గా భూమా అక్కడికి చేరుకున్నారు. ఇళ్ళ స్థలాలు చూపించకుండా పట్టాలు ఇస్తే ఎక్కడికి వెళ్తారని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. పోలీసులను అడ్డం పెట్టుకొని బలవంతంగా ఖాళీ చేయించడం ఒకవైపు కూల్చి వేయడం మరో వైపు ఏమిటని ప్రశ్నించారు. ఆ సమయంలో అధికార యంత్రాంగంతో ఆయన వాగ్వివాదానికి దిగారు. పోలీసులు అక్కడికి చేరుకొని డిఎస్పీ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో త్రీ టౌన్ సీఐ నరసింహులు ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారు. భూమాను బలవంతంగా వాహనంలో ఎక్కించుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. బాధితులు భూమాను తమ రక్షణ వలయంలోకి తీసుకున్నారు. పోలీసులు వారిని చెదరగొట్టి స్టేషన్‌కు తీసుకొని వెళ్ళారు. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి స్వలాభం కోసమే బొగ్గులైన్ ప్రాంత పేద ప్రజలను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యంగా ఖాళీ చేయించడం దారుణమన్నారు. ప్రొక్లైన్‌తో దుకాణాలను కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. తెల్లవారు జామున కరెంట్‌ను తొలగించి ఇందుకు పాల్పడ్డారన్నారు. బాధితులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించిన తర్వాతనే ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. తొలగింపు ప్రక్రియ తెలుసుకున్న మాజీ మంత్రి ఫరూక్, టీడీపీ నేత ఏవి సుబ్బారెడ్డి, ఫిరోజ్‌లు ఘటన స్థలానికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని కలసి వివరాలను తెలిపారు.



భూమాను వాహనంలో తరలిస్తున్న పోలీసులు



విలేఖరులతో మాట్లాడుతున్న భూమా

# తుంగభద్ర జల ప్రళయం.. @ 14 ఏళ్లు

- రోడ్డున పడిన జీవితాలకు గూడేది
- ముక్కలు చెక్కలైన తీర గ్రామాల్లో బతుకు ఛిద్రం
- తలరాత మారని వైనం.. తలదాచుకునేదెలా
- తుంగభద్ర తీరంలో దుర్భర జీవితాలు





పునరావాసాలు పూర్తి కాని ఒక గ్రామం

**ఎమ్మిగనూరుప్రతినిధి, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా తుంగభద్ర తీరం జల ప్రళయానికి గురి అయి కళ్ల ముందే కాలం కరిగిపోతుంది.. గూడులేని బతుకులకు 14 ఏళ్లు నిండాయి... పాలకులు మారారు.. ప్రభుత్వాలు మారాయి.. కానీ వరద బాధితుల తలరాతలు మాత్రం మారలేదు.. 14 ఏళ్లు గడిచిపోయినా గూడుకు నోచుకోని కుటుంబాలు ఉన్నాయంటే ప్రభుత్వాల పనితీరుకు అద్దం పడుతుంది.. పల్లెలు ముక్కలు చెక్కలు అయ్యాయి.. జీవితాలు దుర్భరంగా మారాయి.. బతుకులు ఛిద్రంగా ఉన్నా తుంగభద్ర నదీతీరంలో వరద బాధితులు తలదాచుకునే గూడు ఘోషను పట్టించుకునేది ఎవరు అని ఏళ్ల తరబడిగా గడుస్తున్న దుర్భర జీవితాలపై సూర్య కథనం..

2009 అక్టోబర్ 2 తేదిన తుంగభద్రమ్మ జలప్రలయానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలో కౌతాళం మండలం నదిచాగి, గుడికంబాళి, మెలిగనూరు, కందుకూరు, నుండి తూర్పు దిశగా ఆత్మకూరు మండలం జడ్ వారి పల్లె వరకు ప్రతి పల్లె వరద పునరావాస గ్రామాలుగా 32 ఎంపిక చేసింది అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రోషయ్య ప్రభుత్వం.. ప్రతి గ్రామంలో భూ కొనుగోలు చేసి పునరావాసాలు కల్పించాలనే సంకల్పంతో ఒక్కో వరద బాదితునికి రూ.1.10 లక్షలతో పునరావాసం కల్పించేందుకు నిధులు విడుదల చేసి ఏపి గృహనిర్మిణ సంస్థకు బాద్యతలు అప్పగించింది.. వాటితో పాటు మౌలిక వసతులకు ప్రత్యేక నిధులు అందించింది.. అయినా 2010 నాటికి సంపూర్ణంగా పునరావాసాలు కల్పించి వరద బాధితులను ఆదుకుంటారని ఆశించిన జనాలకు నేటికి గూడులేక తాత్కాలిక షెడ్డుల్లో జీవితాలు జరుపునే పరిస్థితులు దాపురించాయి.. జిల్లాలో కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం, సి. బెళగల్, గూడూరు, కర్నూలు, బ్రాహ్మణకొట్కూరు, నందికొట్కూరు, కొత్తపల్లె, ఆత్మకూరు మండలాల్లో 32 గ్రామాలకు పునరావాసం కల్పించ తలపెట్టినా పన్నెండేళ్లు గడిచినా లక్ష్యం నెరవేరడంలేదు.. సాటి మానవుడిపై ప్రభుత్వాలకు కనికరం కనిపించడంలేదు.

**స్వచ్ఛంద సంస్థల కట్టిన వాసాలు భలే..**

జిల్లాలో వరద బాదితులను ఆదుకున్న విషయంలో ప్రభుత్వానికన్నా స్వచ్ఛంద సంస్థలదే పై చెయ్యి అని చెప్పడంలో అతిసయోక్తి లేదు.. కొన్ని పల్లెల్లో వరద పునరావాసాలు కల్పించడంతో అనంతపురం జిల్లా లోని ఆర్‌డిటి సంస్థ, టివి -9 సంస్థలు చేదోడుగా నిలిచి ప్రలి ఒక్కరికి వారు ఎంపిక చేసేకున్న గ్రామాలను అన్ని హంగులతో పుణరావాసం అందించారు. నిరాశ్రయులు అయిన వరద బాధితులను ఆదుకున్న ఘనతను కూడా దక్కించుకున్నారు. నాడు వారి ఆకలి కేకలను తీర్చడంలో కీలక భూమిక పోషించిన వారిలో నిలింది కూడా అనేకమైన స్వచ్ఛంద సంస్థలు అనే దానిలో అతిసయోక్తి లేదు.

**ప్రభుత్వం చేసింది ఏమిటి అంటే..**

2009 తుంగభద్ర వరదల్లో కొట్టుకు పోయిన గ్రామాల్లో జిల్లాలో 32 గ్రామాలను ఎంపిక చేసుకుని భూ సమస్యను కొనుగోలు చేసి తీర్చేసింది.. అధికారులపై పెట్టిన బాద్యతను వారు పెడ చెవిన పెట్టినా పట్టించుకోకుండా ఇళ్ల నిర్మాణం కోసం అందించిన నిధులను వెనక్కు తీసకుంది. ఒకటి రెండు గ్రామాల్లో నెలకున్న భూ సమస్యను కూడా తీర్చ లేక పోయింది.. నేటికి 14 ఏళ్లు గడిచి పోయినా తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తుంది.. దీంతో నాడు రోడ్డున పడిన జీవితాలు నేటికి అలానే రోడ్డున పడి బతుకు బండి లాగిస్తూనే కొందరు అశువులు కూడా బాశారు.. అయినా పాలకులు, ప్రతిపక్షాలకు చీమ కుట్టినట్టు కూడా లేదు..

**వలస పక్షలం ఎన్నడు ఊరు చేరుతామో ..**

నాడు వరద చేసిన గాయానికి ఉన్న ఇళ్లు కొట్టుకుపోయి బతుకు జీవుడా అంటూ వలస పట్టిన జనం నేటికి ఇంటి వసతులు లేక వలస వెళ్లిన పక్షులం ఎన్నడు ఊరు చేరుకుంటామో అని పుష్కరకాలంగా ఎదురు చూస్తూనే ఉన్నారు.. సమీపంలోని గ్రామాల్లో కొందరు తల దాచుకుంటు ఉంటే.. కొందరు బతుకులు బారమై పట్టణాలకు చేరుకుని చిద్రమైన బతులకులను నడుపుకుంటున్నారు.. అద్దెలు బారెడు అయిన తప్పని సరిగా జీవన సాగించే ధిశలో అష్ట కష్టాలకు లోనౌతున్నారు. ఇక నందవరం మండలంలో నదీకైరవాడి గ్రామంలో భూ సమస్య పరిష్కారం జరగలేదు.. నాగులదిన్నె గ్రామంలో పునరావాస కాలనీలో పూర్తి కాని ఇళ్ల కారణంగా చేనేత కార్మికుల బతుకులు వర్ణనాతీతంగా మారాయి.. ఇలా 12 ఏళ్లగా ఇలా వరద బాధితులు పడుతున్న అవస్థలను తీర్చేందుకు పాలకులు ఇప్పటికైనా చర్యలు చేపడతారని వేచిచూద్దాం..

## శ్రీశైల మల్లన్న సన్నిధికి
# పోటెత్తిన భక్తజనం



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైలం మహా క్షేత్రానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం, సోమవారం గాంధీ జయంతి సెలవు దినాలు కావటంతో తెలుగు రాష్ట్రాల తో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలంకు తరలి వచ్చారు. దేవస్థానం వసతి గదులు, ప్రైవేటు సత్రాలు నిండిపోయాయి.పలువురు భక్తులకు వసతి సౌకర్యం కష్టాలు తప్పలేదు. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేకువజామునే పవిత్ర పాతాళగంగాలో పుణ్య స్థానాలు ఆచరించిన భక్తులు నేరుగా స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఉచిత,శీఘ్ర,అతి శీఘ్ర క్యూ లైన్ లో బారులు తీరారు.పోటెత్తిన భక్త జనంతో క్యూలైన్లన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి.ఈ సందర్భంగా దేవస్థానం పలు ముందస్తు చర్యలు చేపట్టింది.వేకుజామునే ఆలయ ద్వారాలు తెరిచి ప్రత్యేక పూజలు అనంతరం భక్తులను దర్శనానికి అనుమతి ఇచ్చింది.అధిక సంఖ్యలో భక్తులు రావడంతో మల్లన్న దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో భక్తులు వేచి ఉండి స్వామి,అమ్మవార్లను దర్శించుకొని తరించారు.సోమవారం భక్తుల రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉంది.

**ఆంధ్ర,తెలంగాణ సరిహద్దులో భారీగా ట్రాఫిక్ జామ్**

ఆంధ్ర,తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన శ్రీశైలం డ్యాం దిగువన గల లింగాలగట్టు పెద్ద బ్రిడ్జి వద్ద భారీగా వాహన రాకపోకలు స్తంభిస్తున్నాయి.వరుసగా సెలవు దినాలు కావడంతో శ్రీశైల క్షేత్రానికి రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక,మహారాష్ట్ర, తమిళనాడుకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వాహనాల్లో రావడంతో వాహనాల రద్దీతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పెద్ద బ్రిడ్జి నుండి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.అలాగే శ్రీశైలం క్షేత్రం టోల్గేట్ నుంచి కూడా వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.లింగాలగట్టు వద్ద ఎస్సై గంగయ్య యాదవ్ ఆదేశాలతో పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.అటవీ శాఖ సిబ్బంది సైతం టోల్గేట్ వద్ద వాహనాల రద్దీని క్రమబద్ధీకరించారు.

## శ్రీశైలం డ్యాంకు కొనసాగుతున్న వరద



**శ్రీశైలం, మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాలైన జూరాల, తుంగభద్ర నదుల ద్వారా శ్రీశైలం డ్యాంకు వరద నీరు కొనసాగుతుంది. జూరాల, తుంగభద్ర నదుల ద్వారా 11,854 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది.బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ 2 వేల క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 800 క్యూసెక్కులు,హంద్రీనీవా సుజల స్రవంతికి 1,525 క్యూసెక్కులు మొత్తంగా 4,439 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.ఆదివారం సాయంత్రం సమయానికి డ్యాం నీటిమట్టం 855.60 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 93.5810 టీఎంసీలుగా నమోదయింది.కాగా కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో ఎటువంటి విద్యుత్ ఉత్పత్తి చేపట్టలేదు.

## జాతీయస్థాయిలో
# తైక్వాండో క్రీడాకారుల ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఇటీవల జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగిన 14వ జాతీయ ఓపెన్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో నంద్యాల పట్టణంలోని మాస్టర్ అబ్దుల్ మజీద్ శిక్షణలో పలువురు క్రీడాకారులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. రాంచీలో పాల్గొన్న క్రీడాకారులను ఎస్పీ రఘువీర్‌రెడ్డి అభినందించారు.

నీరజ బంగారు పతకం, సానియా, సింధు, పల్లవి రజత పతకాలు, లక్కి కాంస్య పతకం సాధించినట్లు అబ్దుల్ మజీద్ తెలిపారు ఎస్పీ మాట్లాడుతూ నంద్యాలకు జాతీయస్థాయిలో పతకాలు తీసుకుని రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. జిల్లాకు మరె న్నో పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు మారుతికుమార్ పాల్గొని క్రీడాకారులకు పరికరాలు అందజేశారు.




# క్రీడాభివృద్ధికి సహకరిస్తా

- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్
- ఘనంగా రాష్ట్రస్థాయి రగ్బీ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. 40ఏళ్ల నుంచి రాజకీయాలకు అతీతంగా తాను, తన కుటుంబం సభ్యులు క్రీడాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. క్రీడాభివృద్ధికి ఎక్కడ జరుగుతుందో అక్కడ ప్రజలు సంతోషంగాపాటు క్రమశిక్షణ మలుచుకుంటారన్నారు. ఆదివారం నగర శివారులోని ఆదర్శ విద్యా మందిర్ క్రీడాప్రాంగణంలో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ జూనియర్ బాలబాలికల ఛాంపియన్‌షిప్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, డాక్టర్ శంకర్‌శర్మ, ఆదర్శ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్‌హరికిషన్, సౌత్ ఇండియా రగ్బీ డెవలప్‌మెంట్ మేనేజర్ నోయల్, రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా రగ్బీ సంఘం అధ్యక్షుడు గుడిపల్లి సురేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ మాట్లాడుతూ రాష్ట్రంలో రగ్బీ క్రీడాభివృద్ధికి మరింత కృషి చేసి ఇక్కడి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. క్రీడలతో ఆనందం, ఆరోగ్యం అలవర్చుకోవచ్చని, కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను సైతం గుర్తుపట్టని వారు అంతర్జాతీయ క్రీడాకారులను గుర్తిస్తారని కేవీసుబ్బారెడ్డి తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. అనంతరం క్రీడాకారులు నిర్వహించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు చిట్టిబాలు, గంగాధర్, విజయకుమార్, సుధీర్, నాగరత్నమయ్య, కొల ప్రతాప్, పరశురాముడు, ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు బాష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



ఆకట్టుకున్న నృత్యాలు